RNI No.APTEL/2011/38267

# ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 15 సంచిక : 298 బుధవారం 17-06-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రాంగణంలో ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం..

### పాల్గొన్న కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి






సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

సుబేదారిలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం "ప్రపంచ రక్తదాతల దినో త్సవం" వేడుకలను నిర్వ హించారు. ఈ సభకు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ కుడా చైర్మన్ మరియు హనుమకొండ డిసిసి అధ్యక్షు లు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజర య్యారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న తోటి ప్రాణాన్ని కాపాడేందుకు రక్తదానం చేయడం కంటే మించిన మానవతా సేవ మరొకటి లేదని కొనియాడారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని, ముఖ్యం గా యువత ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

హనుమకొండ జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలను ఆమె అభినందించారు. సేవా స్ఫూర్తికి గుర్తింపు.. ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి సన్మానం: సమాజంలో రక్తం కొరతను తీర్చడానికి నిరంతరం శ్రమిస్తూ, 'ఇనగాల ఛారిటబుల్ ట్రస్టు' తరపున అనేక రక్తదాన శిబిరాలను విజయవంతంగా నిర్వహించి నందుకు గాను ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని ఈ వేదికపై ప్రత్యేకంగా సత్కరించారు. కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, రెడ్ క్రాస్ ప్రతినిధుల సమక్షంలో వెంకట్రామ్ రెడ్డికి మెమెంటో అందజేసి, శాలువాతో ఘనంగా అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడు తూ.. ఈ అవార్డు తనపై బాధ్యతను మరింత పెంచిందని, ఇనగాల ఛారిటబుల్ ట్రస్టు ద్వారా భవిష్యత్తులో మరిన్ని సామాజిక, సేవా కార్యక్రమా లను విస్తృతం చేస్తామని, నిరుపేదలకు అండగా ఉ ంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ ఛైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి అధ్యక్షత వహించగా, సొసైటీ కార్యవర్గ ప్రముఖ సభ్యులు ఎన్. రవి, ఇ. వి. శ్రీనివాస్ రావు, పెద్ది వెంకటనారాయణ గౌడ్, పాపి రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## జనాభా ప్రాతిపాదికన మున్నూరుకాపులకు రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించాలి..

### తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి



ప్రత్యక్ష సాక్షి హైదరాబాద్

తెలంగాణలో అత్యధిక జనాభా కలిగి ఉండి, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే బలమైన శక్తిగా ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గానికి మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడం విచారకరమనీ, కావున తక్షణమే మున్నూరుకాపు సామాజిక వర్గానికి త్వరలో విస్తరించబోయే రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గతంలోని అన్ని ప్రభుత్వాలు మున్నూరు కాపులకు మంత్రి వర్గంలో చోటు కల్పించాయనీ, ఈసారి కూడా సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి మున్నూరు కాపు సామాజిక వర్గానికి త్వరలో విస్తరించబోయే రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలని శేర్ నర్సారెడ్డి కోరారు. రాష్ట్ర మంత్రి వర్గంలో మున్నూరు కాపులకు చోటు లేకపోవడం దురదృష్ట కరమనీ, కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి రావడానికి మున్నూరు కాపుల కృషి ఎంతో ఉ ందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని బిసి జనాభాలో అత్యధిక శాతం మంది ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలనీ, నామినేటెడ్ పోస్టుల్లోనూ సముచిత స్థానం కల్పించి మున్నూరు కాపు సామాజిక వర్గానికి తగు న్యాయం చేకూర్చాలని తెలంగాణమున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉ పాధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట..

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం తిరుమలాపూర్ పిడి గ్రామంలో మంగళవారం రోజున అంగన్వాడి కేంద్రాలు పునర్ ప్రారంభం కావడంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలలో 2.5 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారుల నమోదును వంద శాతం పెంచడమే ఈ ప్రత్యేక డ్రైవ్ లక్ష్యం. ఉచిత యూనిఫామ్‌ల పంపిణీ ఈ కార్యక్రమం కింద అంగన్‌వాడీ కేంద్రంలో చేరే ప్రతి చిన్నారికి ప్రభుత్వం తరపున రెండు జతల ఆకర్షణీయమైన యూనిఫామ్‌లను ఉచితంగా అందజేస్తారు. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ సెక్రటరీ, తిరుపతి. గ్రామ సర్పంచ్ కాశ అంజలి




గంగాధర్ ఉప సర్పంచ్ మస్కమ్ ఆంజనేయులు వార్డ్ మెంబర్లు అంగన్వాడి టీచర్లు హరిత. లాల్ బి. హెచ్‌ఎం శ్రీనివాస్. ఉర్దూ స్కూల్ మేడం , వివోలు. ఆశ వర్కర్లు. పిల్లలు, వారి తల్లులు పాల్గొన్నారు.

## తాడిచర్ల ఓపెన్‌కాస్ట్ గనిలో కేంద్ర పర్యావరణ అధికారి తనిఖీలు..



మల్హర్, ప్రత్యక్ష సాక్షి

మండల కేంద్రమైన తాడిచర్ల-1 ఓపెన్‌కాస్ట్ బొగ్గు గనిని కేంద్ర పర్యావరణ, శీతోష్ణస్థితి మార్పుల మంత్రిత్వ శాఖ ప్రాంతీయ అధికారి డాక్టర్ ఎం.టి. కరుప్పాయ్ రెండు రోజుల పాటు క్షుణ్ణంగా పరిశీలించారు. గనిలో పర్యావరణ అనుమతి నిబంధనల అమలు, గాలి, నీటి నాణ్యత, దుమ్ము నియంత్రణ, హరితహారం మరియు వ్యర్థాల నిర్వహణ చర్యలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గని యాజమాన్యం పునరావాస కార్యక్రమాలు, భూసార పరిరక్షణ, సామాజిక బాధ్యత పనుల వివరాలను అధికారికి సమర్పించింది. వివిధ ప్రాంతాలను సందర్శించిన అనంతరం ఆయన తన నివేదికను కేంద్ర మంత్రిత్వ శాఖకు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీ జెన్‌కో జనరల్ మేనేజర్ పి. మోహన్ రావు గారు, ఈఈ సివిల్ తౌఫీల్ అహ్మద్ మరియు గని యాజమాన్యం నుండి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ టి. శ్రీధర్, ప్రాజెక్ట్ హెడ్ ఎ. ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కే ఎస్ ఎన్ మూర్తి, మైన్ మేనేజర్ జి శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ కే సురేష్ బాబు, ఎస్టేట్ ఆఫీసర్ రామచంద్ర మూర్తి, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ రామ్ కుమార్ ఒ అభిషేక్, సర్వే డి.జి.యం ఎమ్ సర్వోత్తమ్ ఒ శేషావతారం, ప్రాజెక్ట్ ఇంజనీర్ కే. కిషన్, హెచ్ ఆర్ డి.జి.యం రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం..

### గాంధీ ఆసుపత్రిలో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అడ్లూరి.. ఆర్థిక సాయం అందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్..



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలో సోమవారం జరిగిన విద్యుత్ ప్రమాదంలో మరణించిన కట్ట అశోక్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. నంది మేడారం గ్రామంలో విద్యుత్ మరమ్మత్తులు చేస్తుండగా కట్ట అశోక్ అని ప్రైవేట్ ఎలక్ట్రిషన్ విద్యుత్ షాక్ తో తీవ్ర గాయాలైన విషయం తెలిసింది. గాయపడిన అశోక్ ను మొదట కరీంనగర్ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం అక్కడి నుండి హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అశోక్ సోమవారం రాత్రి మృతి చెందారు.

ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అశోక్ మృతి విషయం తెలుసుకున్న రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ఉదయం గాంధీ ఆసుపత్రిలో మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహానికి నివాళులు అర్పించారు. రూ. 20వేల ఆర్థిక సహాయాన్ని మంత్రి అడ్లూరి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని మంత్రి అన్నారు. ప్రమాదంపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. మంత్రి వెంట నంది మేడారం గ్రామ సర్పంచ్ వీర్ పాల్ తోపాటు ధర్మారం మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## రాజారాం పల్లిలో ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ పునః ప్రారంభం..

బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి


పెగడపల్లి మండలంలోని రాజారాం పల్లి తండా లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ ఈరోజు స్థానిక సర్పంచ్ రమేష్ నాయక్ ఎం ఈ ఓ సులోచన గారితో కలిసి పునః ప్రారంభం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అనంతరం చైర్మన్ ఎంఈఓ సర్పంచ్ అధికారులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల క్రితం మూతపడ్డ ప్రభుత్వ పాఠశాలను తిరిగి ప్రారంభించడం సంతోషకరమని అన్నారు రేవంత్ రెడ్డి గారి తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో పేదలందరికీ ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు పనిచేస్తున్నారని అన్నారు

నాలుగు సంవత్సరాలకు తిరిగి ప్రారంభించిన ఈ పాఠశాలను నిరంతరంగా నడిచే విధంగా స్థానిక గ్రామ ప్రజలు పిల్లల తల్లిదండ్రులు చూసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వంలో మూతపడిన పాఠశాలను తిరిగి ప్రారంభించడానికి కృషి చేసిన స్థానిక సర్పంచ్ రమేష్ నాయక్, ఎంఈఓ సులోచన గారికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు ఇట్టి పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ



నిర్మాణం కావాలని స్థానిక ప్రజలు కోరగా తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ లక్ష్మణ్ కుమార్ గారి సహకారంతో నిధులు సమకూరుస్తామని చైర్మన్ తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నిజాముద్దీన్ ఎంపీడీవో ప్రేమ్ సాగర్ రావు గిర్ధవర్ జమున మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి మహేష్ పంచాయతీ కార్యదర్శి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## తెలంగాణ యువతకు స్ఫూర్తి దయాకం దక్షిణాఫ్రికాలో జగిత్యాల బిడ్డకు అరుదైన గౌరవం.. వింటర్ హీరో'గా గుర్రాల నాగరాజు ఎంపిక



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

దక్షిణాఫ్రికాలో ప్రముఖ బ్రాండ్ అయిన హాల్స్ సంస్థ సామాజిక సేవలో విశేష కృషి చేస్తున్న వ్యక్తులను గుర్తిస్తూ దేశవ్యాప్తంగా కొంతమందిని వింటర్ హీరో గా ఎంపిక చేసింది. ఈ ప్రతిష్టాత్మక జాబితాలో భారతదేశం నుంచి ఎంపికైన ఏకైక వ్యక్తిగా తెలంగాణ బిడ్డ గుర్రాల నాగరాజుచోటు దక్కించుకోవడం తెలుగు ప్రజలకు గర్వకారణంగా నిలిచింది.

గత 18 సంవత్సరాలుగా దక్షిణాఫ్రికాలో స్థిరపడి, సమాజ సేవలో నిబద్ధతతో పని చేస్తూ నాగరాజు అనేక సేవా కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలో వేలాది మందికి ఆహార సహాయం అందించడం, అత్యవసర పరిస్థితుల్లో తెలుగు ప్రజలకు సహాయం చేయడం, పేదలు, అనాథలు, మానసిక వికలాంగులకు చేయూతనివ్వడం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దక్షిణాఫ్రికాలో భారతీయ మరియు తెలుగు సమాజ అభివృద్ధి కోసం కమ్యూనిటీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఎవరికి ఏ అవసరం వచ్చినా ముందుండి స్పందించే నాయకుడిగా గుర్తింపు పొందారు. మహిళల సాధికారత కోసం మహిళా కిట్ల పంపిణీ, పోలీస్ స్టేషన్లలో బ్లాంకెట్ డ్రైవ్‌లు, సీఎం రిలీఫ్ ఫండ్‌కు సహాయ కార్యక్రమాలు, అవయవ దానంపై అవగాహన కార్యక్రమాలు వంటి అనేక కార్యక్రమాల్లో ఆయన భాగస్వామ్యం అందించారు.


ప్రస్తుతం జె ఎన్ ఎస్ క్లౌడ్ సొల్యూషన్ సంస్థ వ్యవస్థాపకుడిగా, అలాగే అప్ లిఫ్ట్ ఎ చైల్డ్ సౌత్ ఆఫ్రికా డైరెక్టర్ గా సేవలందిస్తూ సాంకేతిక రంగంలోనూ, సామాజిక సేవలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు.

హాల్స్ సంస్థ అందించిన గుర్తింపు కేవలం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా విదేశాల్లో తెలంగాణ పేరు ప్రతిష్టలను చాటుతున్న ప్రతి తెలుగు వ్యక్తికి దక్కిన గౌరవంగా భావిస్తున్నారు. జగిత్యాల నేల నుంచి ప్రారంభమైన ఈ ప్రయాణం నేడు అంతర్జాతీయ స్థాయిలో సేవా స్ఫూర్తికి ప్రతీకగా నిలవడం తెలంగాణ యువతకు స్ఫూర్తిదాయకం. విద్య, కృషి, సేవాభావం ఉంటే ప్రపంచంలో ఎక్కడైనా గుర్తింపు సాధించవచ్చని గుర్రాల నాగరాజు మరోసారి నిరూపించారు.

## సర్పంచ్ వెంకటేష్ కృషి శ్లాఘనీయం..

దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్

మల్లాపూర్ మండలం వెంకట్రావుపేట గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థులు లేని కారణంగా గత మూడు సంవత్సరాల క్రితం మూతపడింది. కొత్తగా సర్పంచ్ ఎన్నిక జరిగినప్పటినుండి సర్పంచ్ కనుముల వెంకటేష్ పాఠశాల పునః ప్రారంభానికి తీసుకున్న చొరవ, శ్రద్ధ కారణంగా 22 మంది విద్యార్థులతో మంగళవారం మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానేశ్వరి నిర్వహణలో పాఠశాల పునః ప్రారంభమైంది. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల కృషి ఫలితంగా విద్యార్థులు అనేక విజయవంతమైనటువంటి ర్యాంకులు, వివిధ రంగాల్లో ఉద్యోగాలు, ట్రిబుల్ ఐటీ బాసర, రకరకాల కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో అద్భుతమైన విజయాలు అందిస్తున్నారు. పిల్లలందరిని తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో




చేర్పించాలని తెలియజేస్తూ, ఈ పాఠశాల పునః ప్రారంభానికి సహకరించిన మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి గారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట గంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి వేల్పుల సురేష్, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు దత్తాత్రి, ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానేశ్వరి, గ్రామపంచాయతీ పాలకవర్గం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రథమ స్వాతంత్ర్య సమర యోధురాలు ఝాన్సీ లక్ష్మీబాయి

## జూన్ 17.. ఝాన్సీ రాణి వర్ధంతి

ఆధునిక భారతదేశ చరిత్రలో బ్రిటిష్ వలస పాలన, విధానాలకు వ్యతిరేకంగా జరిగిన గొప్ప చారిత్రక సంఘటనే '1857 సిపాయిల తిరుగుబాటు'. బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీ... బెంగాలు నవాబు, ఆయన ఫ్రెంచి మిత్రుల కూటమికి 1757 జూన్ 23న ప్లాసీ నిర్ణయాత్మక యుద్ధం జరగగా, తర్వాత వందేళ్లకు ఈ తిరుగు బాటు చోటు చేసుకుంది. దీనినే 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం', 'సిపాయిల పితూరి', 'విప్లవోద్యమం'గా చరిత్రకారులు అభివర్ణించారు. వీరసావర్కర్ తాను రచించిన గ్రంథం ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ లో సిపాయిల తిరుగుబాటు ప్రథమ స్వాతంత్ర్య సమరమని పేర్కొనడం జరిగింది. ఉత్తర, మధ్య భారత దేశంలో బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధం వైఫల్యంతో ముగిసింది. 1857 మే 10న మీరట్లోని బెంగాల్ అశ్విక దళంలో కొందరు సైనికులు ఢిల్లీ వైపు రావడంతో ప్రారంభమైన తిరుగుబాటు, వేగంగా ఉత్తర భారతం మొత్తానికి నిస్తరించింది. మీరట్, ఝాన్సీ, కాన్పూర్, లక్నోలు తిరుగుబాటు తలెత్తిన ముఖ్య ప్రాంతాలు. ఉత్తర భారత దేశ రాజ్యమైన ఝాన్సీ అనే రాజ్యానికి రాణి. 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించింది. భారత దేశంలోని బ్రిటిష్ పరిపాలనలో ఝాన్సీ కీ రాణి గ ప్రసిద్ధికెక్కినది. 1857 లో భారత దేశ తిరుగుబాటు దార్లలో ముఖ్యమైన వాళ్ళలో ఆమె ముఖ్యమైనది.

ఝాన్సీ లక్ష్మీబాయి అసలు పేరు మణికర్ణిక. ఆమె 1828వ సంవత్సరం నవంబరు19 న మహారాష్ట్ర కు చెందిన సతారలో ఒక కర్హాడీ బ్రాహ్మణుల వంశంలో వారణాసిలో విక్రమ నామ సంవత్సరం బహుళ పంచమీ నాడు జన్మించింది. లక్ష్మీబాయికి 13 ఏళ్ళ వయసు లోనే 1842లో ఝాన్సీ పట్టణానికి రాజైన గంగాధరరావు నెవల్కార్ తో వివాహమైంది. దీంతో ఆమె ఝాన్సీ పట్టణానికి మహారాణి అయింది. అప్పటి ఆచారాల ప్రకారం మహారాణి అయిన తర్వాత ఆమె పేరు లక్ష్మీబాయి అయింది. 1851లో లక్ష్మీబాయికి ఒక కుమారుడు జన్మించాడు. అయితే ఆ పిల్లవాడు నాలుగు నెలల వయసులోనే కన్ను మూశాడు. 1853 లో గంగాధర రావుకు అనారోగ్యం సోకింది. వేరే బిడ్డను ఎవరినైనా దత్తత తీసుకోమని అందరూ సలహా ఇచ్చారు. దాంతో ఆయనకు దూరపు బంధువైన వాసుదేవ నేవల్కర్ కుమారుడైన దామోదర్ రావు అనే పిల్లవాడిని చని పోవడానికి కేవలం ఒక్క రోజు ముందుగానే దత్తత తీసుకున్నారు. 1853, నవంబర్ 21 వ తేదీన గంగాధరరావు మరణించాడు.



హిందూ సాంప్రదాయం ప్రకారం దామోదర్ రావు రాజ్యానికి వారసుడు కావల్సి ఉన్నా బ్రిటీష్ ప్రభుత్వం అందుకు అంగీకరించ లేదు. దామోదర్ రావు రాజా కు రక్త సంబంధం కానందు వలన అంటే దత్త సంబంధం కావున, ఈస్ట్ ఇండియా కంపనీ గవర్నర్ జనరల్ లార్డ్ డల్ హౌసి, సిద్ధాంతం ప్రకారం రావు సింహాసనాన్ని అధిష్టించే అధికారం లేదని అతనిని నిరాకరించాడు. రాణి ఝాన్సీని ఇవ్వకూడదని నిశ్చయించు కొన్నది. ఆమె తన సైన్యాన్ని బలపర్చి, తమకు తాముగా వచ్చిన వాళ్ళను పోగుచేసి ఒక సేనను తయారు చేసింది. మహిళలకు కూడా యుద్ధ శిక్షణ ఇవ్వబడింది. యుద్ధ వీరులైన గులాం గాస్ ఖాన్, దోస్త్ ఖాన్, ఖుదా బక్ష్, లాల భు బక్షి, మోతీ బాయి, సుందర్ - ముందర్, ఖాసి బాయి, దీవాన్ రఘునాథ్ సింగ్, దీవాన్ జవహర్ సింగ్ రాణి బలగంలో ఉన్నారు. అలా జరిగిన యుద్ధంలో లక్ష్మీబాయి 1858 జూన్ 17 న గ్వాలియర్ లో యుద్ధ సమయములో మరణించింది. గ్వాలియర్ యుద్ధం గురించి జనరల్ రోస్ ప్రస్తావిస్తూ విప్లవ కారుల్లోకెల్లా ఆమే అత్యంత ధైర్య సాహసాలతో పోరు సల్పిందని కితాబిచ్చాడు. ఆమెకున్న ధైర్యము, పరాక్రమము, వివేకము, భారత దేశంలో 19 వ శతాబ్దములో మహిళలకున్న అధికారం పై ఆమెకున్న ముందుచూపు, ఆమె చేసిన త్యాగాలు ఆమెను స్వాతంత్ర్య పోరాటంలో ఒక ప్రసిద్ధ వ్యక్తిగా నిలిపింది. "జోన్ ఆఫ్ ఆర్క్" లాగా ఆమె భారత దేశ చరిత్రలో ఒక గొప్ప వ్యక్తిగా నిలిచిపోయింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494**

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం : కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

హనుమకొండలోని ప్రభుత్వ మర్కజి ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మంగళవారం సందర్శిం చి విద్యార్థులు, ఉపాధ్యాయు లతో మమేకమయ్యారు. పాఠశాలలో విద్యా బోధన, హాజరు, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన నిర్వహణ తదితర అంశాలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు వివరాలను అడిగి తెలుసు కున్న కలెక్టర్, ముఖ గుర్తింపు (ఫేస్ రికగ్నిషన్) విధానంలో హాజరు నమోదు చేస్తున్నారా అని ఉ పాధ్యా యులను ప్రశ్నించారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న మౌలిక వసతులపై ఆరా తీశారు. పూర్వ ప్రాథమిక తరగతిని సందర్శించిన కలెక్టర్, చిన్నారు లు ఏమి నేర్చుకుంటున్నారో తెలుసుకున్నారు. రాగి జావా తీసుకుంటున్న విద్యార్థులతో మాట్లాడి, భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కు న్నారా అని అడిగారు.

అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, వేసవి సెలవులను ఎలా గడిపారు, ఏవైనా క్రీడలను అభ్యసించారా అని ప్రశ్నించారు. పాఠశాలలు తిరిగి ప్రారంభమైన తర్వాత ఎలా అనిపిస్తోందని విద్యార్థులను అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యా బోధనకు ఉపయోగించే పాఠ్య



సామగ్రిని జాగ్రత్తగా సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు. ఖాన్ అకాడమీ పాఠాలను క్రమం తప్పకుండా వినాలని, వాటిని విద్యాభి వృద్ధికి సద్వినియోగం చేసు కోవాలని చెప్పారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయులతో మాట్లాడిన కలెక్టర్, పాఠశాలలో నిర్మాణం లో ఉన్న డైనింగ్ హాల్ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్, ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని దొగ్గలి శ్రీధర్ డిమాండ్



**ప్రత్యక్ష సాక్షి కరీంనగర్**

ప్రైవేట్ పాఠశాలలు, కళా శాలలు తమ ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తూ తల్లిదండ్రులను పిప్పి పిలుస్తున్నారనీ ప్రభుత్వం వెంటనే ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేసి ఏఏ పాఠశాలకు, కళాశాలలకు ఎంత ఫీజులు వసూలు చేయాలి అనే ప్రభుత్వం నియంత్రణ చేయాల్సి ఉందనీ బీసీ సంక్షేమ సంఘం నాయ కులు దొగ్గలి శ్రీధర్ యువజన సంఘం నాయకులు మాదాసు సంజీవ్ డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల కళాశాల దోపిడీని అరికట్టాలి ప్రభుత్వం లక్షలాది రూపా యలు తల్లిదండ్రుల నుండి దోచుకున్న దీనిని పట్టించు కోవడం లేదు జిల్లా స్థాయిలో పర్యవేక్షించాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలతోకుమ్ముకవుతున్నారనీ వారు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు దీనిపై స్పందిం చాలని లేని పక్షాన విద్యాశాఖ అధికారుల తీర్పు నిరసనగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు, నిరాహార దీక్షలు నిర్వహిస్తా మనీ వారు హెచ్చరించారు.

# జేష్ఠ సోమవతి అమావాస్య సందర్భంగా మహా గాయత్రి యజ్ఞం

**ప్రత్యక్ష సాక్షి జగిత్యాల టౌన్**

విశ్వ గాయత్రి జ్ఞాన మందిర్ జగిత్యాలలో జేష్ఠ మాసం సోమావతి అమావాస్య పురస్కరించుకొని గాయత్రి యజ్ఞం మృత్యుంజయ హోమం గాయత్రి చాలీసా పారాయణం మరియు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పణ అధికమాసముని పురస్కరించుకొని అధిక వైనాలు అమ్మవారికి సమర్పించి విశేష పూజలు నిర్వహించడం జరిగినది. కొమరవెల్లి లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో కాసం అశోక్ గుప్తా. కనపర్తి నాగభూషణం యజ్ఞం నిర్వహించగా సహాయకులుగా మంచి గంగారాం పోచమల్ల సంపత్, భక్తులు వనమాల సత్యనారాయణ దంపతులు, నాగభూషణం దంపతులు, అశోక్ గుప్తా దంపతులు గుండేటి రాజు దంపతులు, గాడి పెల్లి నాగేశ్వరరావు దంపతులు,




పుట్ట బత్తిని శంకర్ దంపతులు, వద్లూరి లక్ష్మీనారాయణ,, చింత శ్రీనివాస్ కార్యకర్తలు భక్తులు విచ్చేసి నారు తదుపరి అన్నప్రసాద వితరణ జరిగినదని కొమరవెల్లి లక్ష్మీనారాయణ తెలియజేశారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను అందజేసిన ఎస్ఐ..



**డిఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణపూర్**

పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్ ను సాంకేతిక పరిజ్ఞానం ద్వారా గుర్తించి, మంగళవారం బాధితురాలికి ఎస్ఐ శ్రీధర్ అందజేశారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ప్రజలు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందజేస్తామని తెలిపారు పట్టణ పోలీస్ స్టేషన్లో మొబైల్ పోర్టల్ ఇంచార్జ్ అఖిల్ రెడ్డిని ఎస్ఐ అభినందించారు.

# ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి : సర్పంచ్ సుంకరి దివ్య సతీష్

**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచి ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో చేపడుతున్న ప్రో. జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా మామిడిగట్టు గ్రామపంచాయతీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం నాడు కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సుంకరి దివ్య సతీష్, విద్యార్థులకు పుస్తకాలు, నోట్‌బుక్‌లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు నేడు ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అర్హత కలిగిన ఉపాధ్యాయుల సేవలతో విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచే అవకాశాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయని ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పలు పథకాలను అమలు చేస్తోందని, తల్లిదండ్రులు వాటిని సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని వారు సూచించారు. సమాజ అభివృద్ధికి విద్యే పునాది అని, బడి బాట కార్యక్రమం ఆ దిశగా కీలక పాత్ర పోషిస్తోందని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్గం పోషం, ప్రధానోపాధ్యాయుడు మోహన్ రావు, పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.




# ఫతేనగర్ డివిజన్‌లో సమస్యలపై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం..



**ఎమ్. లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి (కూకట్‌పల్లి)**

నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తో కలిసి ఈరోజు ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యలపై సమీక్షించడంతో పాటు అధికారుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫతేనగర్ డివిజన్ హరిజన బస్తిలోని జిహెచ్‌ఎంసి కమ్యూనిటీ హాల్‌లో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

**సమావేశానికి ముందు క్షేత్రస్థాయి పరిశీలన:**

దీనదయాళ్ నగర్ బ్రిడ్జ్: సమావేశానికి వచ్చే ముందు దీనదయాళ్ నగర్ బ్రిడ్జ్ ఎత్తు పెంచే పనులపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్ఎండిపి ప్రాజెక్టు అధికారి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, బ్రిడ్జి పనులు ప్రస్తుతం టెండర్ దశలో ఉ న్నాయని, వచ్చే నెలలో పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కి హామీ ఇచ్చారు. ఆర్‌యుబి రోడ్ అండర్ బ్రిడ్జి: అనంతరం ఎమ్మెల్యే ఆర్‌యుబి పనులను పరిశీలించారు. పనులు మందకొడిగా సాగుతుండడంతో అధికారులపై అసహనం వ్యక్తం చేస్తూ, పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

శివ నగర్: శివ నగర్‌లో ఆర్‌యుబి నిర్మాణం వల్ల ఇళ్లు కోల్పోయే వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటానని అక్కడి ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**సమీక్షా సమావేశంలో ప్రధానాంశాలు..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, "కావాలని కక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేసింది. అదేవిధంగా ఫతేనగర్ డివిజన్‌ను కూడా మూడు ముక్కలు చేయడం జరిగింది. దీనివల్ల ప్రజలు ప్రభుత్వ పథకాలు పొందాలన్నా, మున్సిపల్ కార్యాలయానికి వెళ్లాలన్నా అధిక ఖర్చుతో పాటు సమయం వృథా అవుతోంది. ఇది ప్రజలను ఇబ్బందులకు చేసే చర్య" అని విమర్శించారు.

సమావేశంలో స్థానిక ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు:

- పలు కాలనీల్లో డ్రైనేజీ సమస్యలు వీధిలైట్లు వెలగకపోవడం సమస్య చాలా ఉందని
- చెత్త సేకరణ సరిగ్గా జరగకపోవడం
- -- ప్రధానస్మశాన వాటిక అభివృద్ధి పనులు చేపట్టాలి
- మంచినీటి సరఫరా సరిగ్గా లేకపోవడం

వీటిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే , అక్కడే ఉన్న అధికారులను ప్రజల కోరిక మేరకు అవసరమైన నిధులకు అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ , బేగంపేట్ మాజీ కార్పొరేటర్ మహేశ్వరిశ్రీహరి , కొత్తటి రాములు , కంచి బిక్షపతి , సుదర్శన్ రెడ్డి , వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం..




**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవలో 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మందమర్రి పట్టణంలో పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో సోమవారంనాడు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొని పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేశారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఆవరణలోని చెత్తను తొలగించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికిదోహదపడతాయని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన స్వచ్ఛ భారత్ అభియాన్ దేశవ్యాప్తంగా పరిశుభ్రతపై చైతన్యంతీసుకువచ్చిందన్నారు. ప్రతి పౌరుడు తమ ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంపై పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీం, అధ్యాపక బృందం పాల్గొన్నారు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ఇన్‌చార్జి అక్కల రమేష్, సీనియర్ నాయకులు డీవీ దీక్షితులు, మల్యాల రాయమల్లు, రొడ్డ మోహన్, మేకల రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి శనిగారపు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గాదె రాములు, కార్యదర్శి దుర్గం సత్యంబాబు, మిట్ట తిరుపతి, జక్కుల మహేష్, ప్రవీణ్ తదితరులు, పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో ఎంపీ అర్వింద్‌కు ఘన స్వాగతం..

**డి సుధాకర్ ప్రత్యక్షహాసాక్షిహామెట్‌పల్లి టౌన్**

మెట్‌పల్లిహాహాజగిత్యాల జిల్లాలో పలు కార్యక్రమాలలో మంగళవారంహాపాల్గొనేందుకు వెళ్తున్న ఎంపీహాహాకి మెట్‌పల్లి లో బీజేపీ పట్టణ అధ్యక్షులు దొనికెల నవీన్ ఆద్వర్యంలో ఘన స్వాగతం లభించింది రేణుక ఎల్లమ్మ తల్లి ప్రసాదం అందజేత మెట్ పల్లి రేణుక ఎల్లమ్మ తల్లికి ఇరవైఒక్క సంవత్సరాలు దాటిన సందర్భంగా ప్రత్యేక పూజలు చేయించి ఎంపీ అర్వింద్ ధర్మపురి కి బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు జిల్లా ప్రధానకార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్ కౌన్సిల్ మెంబర్ నరేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు దొనికెల నవీన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్‌హాహాకౌన్సిలర్ లు బీజేపీ నాయకులు కార్యకర్తల సమక్షంలో ఘనంగా స్వాగతం పలికిన అనంతరం రేణుక ఎల్లమ్మ



తల్లి ప్రసాదం అందజేసి తినిపించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు పుదరి అరుణ మేడం తదితరులు ఉన్నారు.

# ప్రకృతి ప్రసాదం.. ఆరోగ్యానికి వరం

# తాటి ముంజులు







ప్రపంచీకరణ .. కార్పొరేటరీకరణతో ప్రకృతి ప్రసాదించే ప్రతి ఫలంలోనూ కల్తీ చోటు చేసుకుంటుంది. కానీ తాటి ముంజలు స్వచ్ఛతే సొంతం చేసుకుంది. మనకు ప్రకృతి ఇచ్చే పండ్లు, కాయలు ఎన్నో కల్తీలతో మార్కెట్‌లోకి వస్తున్నాయి. కొబ్బరి, మామిడి, సీతాఫ లం, జామి, ద్రాక్ష ఇలా అన్నింటికి రసాయనాలు, ఎరువులు, పురుగు మందులు వినియోగిస్తున్నారు. వాటిపై కార్పొరేట్ దృష్టి పడిన తర్వాత స్వచ్ఛమైనవి లభించడం లేదు. కొన్ని విషపూరితంగా మారుతున్నాయనడంలో సందేహం లేదు. కానీ ఇప్పటికీ తాటి ముంజు లు స్వచ్ఛంగానే లభిస్తున్నాయి. దీంతో ఆరోగ్య ప్రదాతగా విరజిల్లుతున్నాయి. వేసవి కాలంలో లభించే ఇవి ఎండలు, ఉష్ణోగ్రతల నుంచి ఉపశమనం కలిగిస్తున్నాయి. ఒకప్పుడు వీటి అమ్మకాలకు గ్రామీణ ప్రాంతాలకే పరిమితం. ఇప్పుడు వీటికి హైదరాబాద్‌లోనూ గిరాకీ ఉంది.

కమాన్ పూర్, : కల్తీ లేనివి మందులు వాడనివి కేవలం తాటికాయలే.. వేసవి వచ్చిందంటే చాలు తాటి చెట్లకు కాయలు విరివిగా కనిపిస్తాయి. ప్రతి ఒక్కరూ తినాలనే తాపత్రయం పడుతుంటారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో మాత్రమే అందుబాటులో ఉండే తాటి ముంజులు ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో సైతం లభ్యమవుతున్నాయి. హైదరాబాద్ నడిబొడ్డులో కూడా వీటి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. జిల్లా కేంద్రాలతో పాటు మండల కేంద్రాల్లో సైతం తాటి ముంజలు విక్రయిస్తున్నారు. ఏ కాలమైనా పెద్దగా ఇబ్బందులుండవు కానీ, వేసవి కాలం వచ్చిందంటే వేసవి తాపానికి భయవడతాం. ఓవైపు భానుడు భగభగ.. మరోవైపు రోడ్లన్నీ నిప్పుల కుంపటిని తలపించేలా సుర్రుమంటాయి. ఇళ్లలో నీడపట్టున కూర్చున్నా ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయిపోతాం. కాలానికి తగ్గట్టు కమ్మని రుచులను వెంటబెట్టుకు వచ్చే తాటి ముంజలను తింటూ వేసవితాపం నుంచి ఉపశమనం పొందుతున్నారు.

తాటి ముంజ మజాయే వేరు..: వేసవిలో ఎన్ని పళ్లు తిన్నా.. శీతల పానీయాలున్నా.. తాటి ముంజల మజాయే వేరుగా ఉంటుంది. వీటికి ఉండే ఆదరణ అంతా ఇంతా కాదు. తాటి ముంజల ధర కూడా ఏమంత తక్కువ కాదు.. పట్టణ ప్రాంతాల్లో చాలా బాగా డిమాండ్ ఉంది. ఆరోగ్యాన్ని అందించడంలో కూడా తాటి ముంజలు ముందుంటాయి. వేసవిలో మాత్రమే లభించే వీటిని సిప్ చేయకుండా ప్రతి ఒక్కరూ తినాలనుకుంటారు. ప్రతి గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి పట్టణ ప్రాంతాల్లో తాటి ముంజలకు డిమాండ్ బాగా పెరిగింది. వేసవిలో మాత్రమే లభించడంతో పాటు ఆరోగ్యానికి మేలు చేయడంతో తాటిముంజలను కొనుగోలు చేయడానికి నగరవాసులు ఆసక్తి చూపుతున్నారు.

**ఎన్నో లాభాలు:** అమ్మకం దారులు రోడ్డు పక్కనే కూర్చుని అమ్మడం మొదలు పెట్టిన గంటల వ్యవధిలోనే అమ్ముడు పోతున్నాయి. ప్రస్తుతం నగరల్లో ఒక ముంజ పది రూపాయలకు విక్రయిస్తున్నారు. తాటి ముంజల్లో విటమిన్ బి7, విటమిన్ , సోడెలుర్ ఫైబర్, పొటాషియం, కాల్షియం విసిమిన్- ఎ, ఎమిన్-డి విటమిన్- జింక్, ఐరన్ లతో పాటు న్యూట్రిన్స్ కూడా పుష్కలంగా ఉంటాయి. వేసవికాలంలో శరీరంలోని లవణ పదార్థాలు చెమట రూపంలో బయటకు వెళ్లిపోతాయి. దీంతో డీహైడ్రేషన్ ఏర్పడి జనం అస్వస్థతకు గురవుతారు. అందుకే ఎండాకాలంలో నీటిని ఎక్కువగా తీసుకోవాలని డాక్టర్లు చెబుతుంటారు. వేసవిలో శరీరానికి నీరు ఒక్కటే సరిపోదు. ఎన్నో రకాల జ్యూస్‌లు, పండ్లు తినాల్ని వస్తుంది. తాటి ముంజలు ఉంటే చాలు ఎంతటి ఎండ తీవ్రతకైనా అలసిపోకుండా యాక్టివ్ గా ఉంటారు. తాటి ముంజల్లో శరీరానికి అవసరమయ్యే మినరల్స్, షుగర్స్ ఉంటాయి. ఇవి శరీరాన్ని బ్యాలెన్స్‌డ్‌గా ఉంచుతాయి.

శరీరానికి చల్లదనాన్ని అందించడంలో అద్భుతంగా సహాయపడతాయి. వేసవి వల్ల ఒంట్లో పెరిగే వేడిని అమాంతం తగ్గించడంలో తాటి ముంజలు ముందుంటాయి. తాటి ముంజల్లో ట్యూమర్లను తగ్గించే లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి బ్రెస్ట్ క్యాన్సర్ కణాలను డెవలప్ చేసే ఫైటోకెమికల్స్ అంథోసాయనిన్లను నిర్మూలిస్తాయి. వీటిని తరచుగా తీసుకుంటే క్యాన్సర్‌కు దూరంగా ఉండొచ్చు. తాటి ముంజల్లో విటమిన్లు, మినరల్స్, ఐరన్, జింక్, ఫాస్ఫరస్, పొటాషియం వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.

**అనేక రుగ్మతలకు చెక్:** నీటి శాతం ఎక్కువ, క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల అధిక బరువుకు చెక్ పెట్టవచ్చు. తాటి ముంజల్లో పొటాషియం ఎక్కువగా ఉండడంతో రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవచ్చు. పొటాషియం శరీరంలో ఉండే వ్యర్థాలను సమర్థవంతంగా తొలగిస్తుంది. కిడ్నీ లివర్ సమస్యలు కూడా దూరంగా ఉంటాయి. మలబద్ధకంతో ఇబ్బంది పడేవారు తాటి ముంజెలు తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. వేసవిలో వచ్చే వేడి వల్ల విరోచనాల సమస్య వస్తూ ఉంటుంది. తాటి ముంజలు తీసుకోవడం వల్ల సమస్యను పరిష్కరించవచ్చు. కడుపు ఉబ్బరం, కడుపులో వికారం, కడుపు నొప్పి, జీర్ణాశయ సమస్యలు కూడా దూరంగా ఉంటాయి. గర్భవతులకు కలిగే కండరాల తిమ్మిర్లు, అలసట తగ్గించడంలో తాటి ముంజలు బాగా సహాయపడతాయి. శరీరానికి మేలు చేసే పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వేసవి కాలంలో మన శరీరం నుండి చెమట బయటకు పోతుంది. శరీరంలోని పోషకాలు చెమట రూపంలో బయటకు పోతాయి. వాటిని భర్తీ చేయడానికి తాటి ముంజలు ఎంతో అవసరం.

**చలువ కోసం:** తాటి ముంజలో తక్కువ మొత్తంలో క్యాలరీలు, ఎక్కువ మొత్తంలో శరీరానికి కావాల్సిన శక్తి ఉంటాయి. కాబట్టి వేసవిలో చలువ కోసం తాటి ముంజల్ని తినడం చాలా అవసరం. కొంతమందికి ఎండాకాలంలో వేడికి ముఖంపై చిన్న చిన్న మొటిమల్లా వస్తుంటాయి. వీటి నుంచి ఉపశమనం పొందాలంటే కూడా తాటి ముంజల్ని తినాల్సిందే!

**నిర్జలీకరణం నుంచి ఉపశమనం..:** ఎండాకాలంలో ఎన్ని నీళ్లు తాగినా నిర్జలీకరణ అయిపోవడం సర్వసాధారణం. కాబట్టి ముంజల్లో నీటి శాతం అధికంగా ఉండటం వల్ల వీటిని తింటే ఈ సమస్య నుంచి మనల్ని కాపాడుకోవచ్చు. వేసవిలో శరీరానికి కావాల్సిన మినరల్స్, చక్కెరలను ఇవి సమతుల్యం చేస్తాయి. వీటిలో అధిక మొత్తంలో ఉండే విటమిన్ బి, ఐరన్, క్యాల్షియం శరీరానికి చాలా అవసరం. ఈ పండ్లు ఆకారంలో లీచీ పండును పోలి ఉంటాయి. రుచి లేత కొబ్బరిలా ఉంటుంది.

**గర్భిణులకూ మంచిదే..:** గర్భధారణ సమయంలో కొంతమందికి ఏది తిన్నా జీర్ణం కాకపోవడం లాంటి సమస్య ఎదురవుతుంది. అలాంటి వారు ముంజల్ని తినాలి. ఫలితంగా జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. అంతేకాకుండా.. ఈ సమయంలో ఎదురయ్యే మలబద్ధకం, ఎసిడిటీ.. లాంటి ఆరోగ్య సమస్యల్ని కూడా దూరం చేస్తాయి.


**బరువునూ తగ్గిస్తాయి:** తాటి ముంజల్లో శరీరానికి కావాల్సిన ఎ, బి, సి విటమిన్లు, ఐరన్, జింక్, ఫాస్ఫరస్, పొటాషియం.. వంటివి పుష్కలంగా ఉంటాయి. వీటిలో అధిక మొత్తంలో నీరు ఉండటం వల్ల శరీర బరువును తగ్గించడంలో ఇవి ఎంతగానో తోడ్పడతాయి. అలాగే చికెన్‌పాక్స్‌తో బాధపడే వారికి దురద నుంచి ఉపశమనం అందించి, శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.

**విషపదార్థాలు మాయం..:** తాటి ముంజలు కాలేయ సంబంధ సమస్యల్ని కూడా తగ్గిస్తాయి. ఈ పండులో అధిక మొత్తంలో ఉండే పొటాషియం మన శరీరంలో ఉండే విషపదార్థాలను తొలగిస్తుంది.

**వాంతులయ్యేలా ఉంటే..:** అధిక ఎండ వేడిమికి కొంతమందికి ఒక్కోసారి వాంతులయ్యేట్లు అనిపిస్తుంది. ఇలాంటప్పుడు నిమ్మరసం తాగుతారు. ఒకవేళ నిమ్మరసంతో ఎలాంటి ఫలితం లేకపోతే తాటి ముంజలు తినడం మంచిది. వెంటనే ఆ సెన్సేషన్ నుంచి ఉపశమనం పొందవచ్చు. వేసవిలో అలా కాసేపు బయటికి వెళ్లొస్తేనే అలసిపోతాం కదా! అంతేకాదు.. విపరీతమైన చెమట పోస్తుంది.. ఫలితంగా శరీరం అధిక మొత్తంలో నీటిని కోల్పోతుంది. ఈ క్రమంలో శరీరం కోల్పోయిన నీటిని అందించి, అలసట నుంచి ఉపశమనం పొందడానికి ఒక సులువైన మార్గం తాటి ముంజల్ని తినడం..

**క్యాన్సర్ల నుంచి..:** తాటి ముంజలు.. వివిధ రకాల ట్యూమర్స్, బ్రెస్ట్ క్యాన్సర్ కణాలను అభివృద్ధి చేసే ఫైటోకెమికల్స్, ఆంథోసయనిన్ లాంటి వాటిని నిర్మూలిస్తాయి. కాబట్టి ఈ పండుని ఎక్కువగా తినడం వల్ల క్యాన్సర్ల నుంచి కూడా దూరంగా ఉండొచ్చు. శరీరంలో గ్లూకోజ్ స్థాయినిపెంచి..శరీరానికి కావాల్సినమినరల్స్,న్యూట్రియంట్ల శాతాన్ని బ్యాలన్స్ చేయడంలో కూడా ముంజలు కీలక పాత్ర పోషిస్తాయి.

# ఒత్తయిన జుట్టు కోసం



జుట్టు ఒత్తుగా నిగనిగలాడుతూ ఉండాలని ప్రతిఒక్కరూ ఆశపడతారు. కానీ, నేటి ఉరుకులు పరుగుల జీవితంలో జుట్టుపై శ్రద్ధపెట్టే సమయమెక్కడిదీ? జుట్టు సమస్యలకు ఒత్తిడి, నిద్రలేమి వంటి కారణాలెన్నో. చాలామంది జుట్టురాలడం, చుండ్రు వంటి సమస్యలను తగ్గించుకునేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. హెయిర్ ప్యాక్‌లు, మసాజ్‌లు, రకరకాల చిట్కాలు పాటిస్తారు. ఒత్తయిన జుట్టుకోసం మీరూ ఓసారి ఇలా ట్రై చేయండి.


క్యారెట్: క్యారెట్ వెంట్రుకలను దృఢంగా ఉంచడంలో తోడ్పడుతుంది. దీనిలో విటమిన్ బీ7 పుష్కలంగా ఉంటుంది. దీన్నే బయోటిన్ అని పిలుస్తారు. ఇది జుట్టు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. అందుకే దీన్ని ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాగే క్యారెట్‌ని ఉపయోగించి తయారుచేసిన హెయిర్‌ప్యాక్‌ని అప్పుడప్పుడూ వేసుకోవడం ద్వారా మంచి ఫలితం పొందచ్చు. దీనికోసం కొన్ని క్యారెట్ ముక్కలను తీసుకొని నీటిలో వేసి ఉడకబెట్టి మెత్తటి పేస్ట్‌లా తయారుచేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు అప్లై చేసి అరగంట పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత తలస్నానం చేయాలి. ఈ ప్యాక్ వెంట్రుకలు రాలడాన్ని నియంత్రించి వాటిని దృఢంగా పెరిగేలా చేస్తుంది.

గ్రీన్ టీ: గ్రీన్ టీ తాగడంతో పాటు తలకు ప్యాక్‌లా పట్టించడం వల్ల కూడా జుట్టు రాలే సమస్యను తగ్గించుకోవచ్చు. దీనికోసం నాలుగైదు గ్రీన్ టీ బ్యాగ్‌లను.. అరలీటర్ నీటిలో వేసి వేడి చేయాలి. నీళ్లు చల్లారిన తర్వాత పక్కన పెట్టుకోవాలి. తలస్నానం చేసిన తర్వాత ఈ నీటితో తలను బాగా తడపాలి. పది నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. ఇది మంచి కండిషనర్‌గా పనిచేస్తుంది.

మందారం హెయిర్ ప్యాక్: ముందుగా మందార పూలను రెండు రోజుల పాటు ఎండలో ఆరబెట్టుకోవాలి. పూలతో పొడి చేసుకోవాలి. ఇప్పుడు మూడు టేబుల్ స్పూన్ల పెరుగులో ఓ టేబుల్ స్పూన్ మందారం పొడిని కలపాలి. ఇందులో రోజ్ మేరీ ఎస్సెన్స్ కూడా కలుపుకోవచ్చు. ఇది పింక్ రంగులోకి మారిన తర్వాత తలకు పట్టించి ఆరిన తర్వాత తలస్నానం చేయాలి.

# పర్పుల్ రంగు బెండకాయలను తింటున్నారా.. లేదా..

## తినకపోతే ఈ ప్రయోజనాలను కోల్పోతారు..!




బెండకాయలు మనం తరచూ తినే కూరగాయల్లో ఒకటి. వీటితో కూర, పులుసు, వేపుడు చేస్తుంటారు. చారులోనూ బెండకాయలను వేసి తింటారు. బెండకాయలు ఎంతో రుచిగా ఉంటాయి. వీటితో అనేక రకాల వంటకాలను చేయవచ్చు. అయితే బెండకాయల్లోనూ అనేక రకాలు ఉన్నాయి. వాటిల్లో పర్పుల్ కలర్ బెండకాయలు కూడా ఒకటి. ఆకుపచ్చని బెండకాయల తరువాత మనకు ఇవే అధికంగా లభిస్తాయి. పర్పుల్ కలర్ బెండకాయల్లో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందువల్లే ఈ కాయలు ఆ రంగులో ఉంటాయి. ఆంథో సయనిన్స్ అనేవి యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పర్పుల్ కలర్ బెండకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

ఆర్థరైటిస్ నొప్పులకు..: పర్పుల్ రంగు బెండకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ బెండకాయల్లోని ఆంథో సయనిన్స్ యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కూడా కలిగి ఉంటాయి. కనుక ఈ కాయలను తింటే ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. వాపులు కూడా తగ్గిపోతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఈ బెండకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ క్యాన్సర్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక ఈ కాయలను తింటే క్యాన్సర్ కణాలు పెరగనీయకుండా అడ్డుకోవచ్చు. పర్పుల్ బెండకాయల్లో మ్యుసిలేజ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జిగురు లాంటి పదార్థం. ఇది మన శరీరంలో చేరితే కొలెస్ట్రాల్‌కు అతుక్కుంటుంది. దీంతో కొలెస్ట్రాల్ తొలగించబడుతుంది. జీర్ణ వ్యవస్థ ద్వారా అది బయటకు వస్తుంది. దీని వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

షుగర్ ఉన్నవారికి..: ఈ కాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు ఈ బెండకాయలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం పర్పుల్ రంగు బెండకాయలను తినడం వల్ల షుగర్ లెవల్స్‌ను సైతం తగ్గించుకోవచ్చు. ఈ కాయల్లో ఉండే పలు రకాల సమ్మేళనాలు ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా గ్రహిస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గిపోతాయి. ఈ కాయల్లో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. అలాగే షుగర్ లెవల్స్ తగ్గేందుకు కూడా సహాయం చేస్తుంది.

అనేక విటమిన్లు, మినరల్స్..: పర్పుల్ కలర్ బెండకాయలలో అనేక విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఈ కాయల్లో విటమిన్ సి ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్ట పరుస్తుంది. వీటిల్లో ఉండే విటమిన్ కె గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం అవకుండా జాగ్రత్త పడవచ్చు. ఈ కాయల్లో ఉండే విటమిన్ బి9 (ఫోలేట్) గర్భిణీలకు ఎంతో మేలు చేస్తుంది. శిశువు ఎదుగుదలకు సహాయ పడుతుంది. ఈ బెండకాయల్లో ఉండే విటమిన్ ఎ రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు కంటి చూపును మెరుగు పరుస్తుంది. కణాలు నిర్మాణం అయ్యేలా చూస్తుంది. పర్పుల్ కలర్ బెండకాయల్లో అనేక రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇవి శరీరంలో శక్తి స్థాయిలను పెంచుతాయి. మెటబాలిజం సరిగ్గా ఉండేలా చూస్తాయి. ఇలా ఈ బెండకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# గర్భం దాల్చిన తొలి నాళ్లలో మహిళల్లో కనిపించే సంకేతాలు, లక్షణాలు ఇవే..!



గర్భం దాల్చడం అన్నది మహిళలకు మాత్రమే లభించిన ఒక గొప్ప వరం. ఈ క్రమంలోనే సంతానం లేని ఎందరో మహిళలు సంతానం పొందేందుకు ఆరాట పడుతుంటారు. ప్రస్తుతం చాలా మంది ఆలస్యంగా వివాహాలు చేసుకుంటున్నారు, దీనికి తోడు హార్మోన్ల సమస్యలు వస్తున్నాయి. కనుక చాలా మంది మహిళలు సంతానం పొందలేకపోతున్నారు. అయితే గర్భం దాల్చిన మహిళలకు మాత్రం మొదటి సారి అయితే లక్షణాలు సరిగ్గా తెలియవు. తాము గర్భం ధరించామని కూడా గుర్తించలేరు. కానీ శరీరం తెలియజేసే కొన్ని సంకేతాలు, లక్షణాలను పరిశీలిస్తే మహిళలకు తాము గర్భం దాల్చారో లేదో అన్న విషయం సులభంగా ఇట్టే తెలిసిపోతుంది. ఆ సమయంలో మహిళల్లో కొన్ని నిర్దిష్టమైన లక్షణాలు కనిపిస్తాయి.

నొప్పులు..: గర్భం దాల్చిన మహిళల్లో చాలా వరకు మొదటి రెండు వారాల వరకు ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ కొందరికి మాత్రం పలు లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా శుక్రకణంతో ఫలదీకరణం చెందిన అండం గర్భాశయ గోడకు చేరుతుంది. ఆ సమయంలో కాస్త రక్త స్రావం అవుతుంది. పీరియడ్స్ వచ్చాక లేదా రావడానికి కొన్ని రోజుల ముందు ఇలా జరుగుతుంది. దీన్ని చూసి చాలా మంది మహిళలు నెలసరి సరిగ్గా రావడం లేదని భావిస్తారు. కానీ గర్భం దాల్చారు అన్న విషయాన్ని గుర్తించలేరు. గర్భం దాల్చిన మహిళలకు పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పుల లాంటి నొప్పులు వస్తాయి. దీంతో ఆ నొప్పులను పోల్చులేకపోతారు. ఇలా కూడా వారికి ఆ విషయం తెలియదు.

నీరసం, అలసట..: ఉన్నట్లుండి సడెన్‌గా నీరసం వస్తున్నా, తీవ్రమైన అలసటగా ఉన్నా, విశ్రాంతి తీసుకోవాలని అనిపిస్తున్నా అది గర్భం వచ్చిందన్న విషయాన్ని తెలియజేస్తుంది. అయితే కొందరు మహిళలకు హార్మోన్లలో వచ్చే హెచ్చు తగ్గుల కారణంగా కూడా ఇలా జరుగుతుంది. కనుక ఈ సమస్య ఉంటే డాక్టర్‌ను సంప్రదిస్తే పరీక్ష చేసి సరైన సమస్య నిర్ధారిస్తారు. దీంతో అందుకు అనుగుణంగా చికిత్స తీసుకోవచ్చు. అలాగే గర్భం దాల్చిన మహిళల్లో కొందరికి స్తనాలు మృదువుగా మారి కాస్త వాపులకు గురైనట్లు అవుతాయి. ముట్టుకుంటే భారంగా అనిపిస్తాయి. కొందరికి ఆ భాగాల్లో సూదులతో గుచ్చినట్లు కూడా అనిపిస్తుంది. నిపుల్స్ ముదురు గోధుమ రంగులోకి మారుతాయి.

ఈ లక్షణాలు కూడా ఉంటాయి..: గర్భం దాల్చిన మహిళలకు పీరియడ్స్ రావు. మహిళలు తమ పీరియడ్‌ను మిస్ అయితే గర్భం దాల్చారేమో చెక్ చేసుకోవాలి. ఇందుకు అవసరం అయితే టెస్టింగ్ కిట్‌ను వాడవచ్చు. కొన్ని సార్లు ఈ కిట్స్ ద్వారా సరైన ఫలితాలు రావు. కనుక డాక్టర్‌ను కలిసి పరీక్ష చేయించుకుంటే మంచిది. అలాగే మూత్ర విసర్జన తరచూ చేయాల్సి రావడం, వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం, ఆహారం బాగా తినాలని అనిపించడం, మూడ్ మారుతుండడం, తలనొప్పి, మలబద్దకం, కడుపు ఉబ్బరం, శరీర ఉష్ణోగ్రతలో తీవ్రమైన హెచ్చు తగ్గులు వెంట వెంటనే రావడం, వాసన చూసే శక్తి పెరగడం, నోట్లో లోహపు రుచి అనిపించడం.. ఇవన్నీ గర్భం దాల్చారని తెలియజేసేసంకేతాలు. అయితేఇవి అందరిలోనూ కనిపించాలని నియమం ఏమీ లేదు. కనుక ఈ సూచనలు కనిపిస్తే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవడం మంచిది.

# వర్షాకాలం నాటికి ౯౦ శాతం అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం : ఎమ్మెల్యే నాయిని




సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

కాజీపేట 61వ డివిజన్‌లోని వెంకటాద్రి నగర్ మరియు ప్రశాంత్ నగర్ లలో కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వర్షాకాలం నాటికి డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో 90 శాతం పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. శంకుస్థాపనలు చేయడం, ప్రారంభోత్సవాలు నిర్వహిం చడం వరకే తమ బాధ్యత కాదని, నిర్ణీత గడువులో పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి పనికి కాలపరిమితి నిర్ణయించి, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు.

కాజీపేట అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్న ఆయన,గత ప్రభుత్వాల మాదిరిగా హామీలకే పరిమితం కాకుండా పనులు చేసి చూపిస్తున్నామని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాజీపేట రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనులను వేగవంతం చేశామని, త్వరలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా కాజీపేట బస్‌స్టాండ్ నిర్మాణం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లతో చర్చలు జరుపుతున్నా మని తెలిపారు. ప్రజా అవసరా లకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.

గడిచిన రెండున్నర సంవత్స రాలుగా నగరంలో ఎటువంటి భూ కబ్జాలు జరగకుండా చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు అన్ని ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నా మని తెలిపారు. ఇటీవల హంటర్ రోడ్ లో కొందరు వ్యక్తులు చేసిన ఉదాంతం ప్రజలు గమనించారని తెలిపారు.

వైఎస్సార్ నగర్ సంబంధిత అంశంపై జిల్లా యంత్రాంగం సమగ్ర విచారణ నిర్వహిస్తోందని చెప్పారు. ప్రైవేట్ భూములకు సంబంధించి కోర్టు తీర్పే అంతిమమని, ప్రభుత్వం న్యాయపరమైన నిర్ణయాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు. భూమి ప్రభుత్వ స్థలమని తేలితే ఒక్క గజం కూడా ఆక్రమణకు గురికాకుండా కాపాడుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అవసరమైతే ఆ స్థలంలో బస్‌స్టాండ్, పోలీస్ స్టేషన్ లేదా ఇతర ప్రజాప్రయో జన కార్యక్రమాలను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలి స్తామని తెలిపారు. గతంలో జరిగిన భూ ఆక్రమణలపై స్పందించని ప్రతిపక్ష పార్టీలు ఇప్పుడు రాజకీయ విమర్శలు చేయడం సమంజసం కాదని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజల ఆస్తులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో తమ ప్రభుత్వం రాజీ పడదని ఆయన స్పష్టం చేశారు.

# నియోజకవర్గంలో ఒక్క ఎకరం ఎండిపోకుండా సాగు నీరు అందిస్తా..

## రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి.. స్టేషన్ గణపురం ఎమ్మెల్యే కడియం




సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

నా 32ఏళ్ల రాజకీయ జీవితం లో ఏ ఒక్కరి దగ్గర అయిన పనులు ఇస్తాననో, పథకాలు ఇస్తాననో ఒక్క రూపాయి తీసుకున్నట్లు నిరూపించినా ఇక్కడిక్కడే నా పదవికి రాజీనామా చేసి వెళ్ళిపోతానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సవాల్ చేశారు. జఫర్ గడ్ మండలం తమ్మడ పల్లి (జీ) గ్రామంలో హెల్త్ సెంటర్, సీసీ కెమెరాలు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా స్వయం ఉపాధి కూరగాయల నమూనా షెడ్డు, సీసీ రోడ్స్, వైకుంఠ రథం, రచ్చబండ వంటి అభివృద్ధి పనుల ప్రారంబో త్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళల కోలాటాలు, డిజే పాటలతో గ్రామస్తులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. దింతో మహిళలతో కలిసి కోలాటం ఆడి కాసేపు సందడి చేశారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన గ్రామ సభలో ప్లాల్గొ న్నారు. అనంతరం తీగారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, సిసి రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గారు పాల్గొన్నారు. అలాగే తమ్మడపల్లి జీ గ్రామంలో పదవ తరగతిలో మండల టాపర్ గా బాసరలో సిటు సాధించిన గాదె శ్రీజ అభినందించి 10వేల రూపాయల బహుమతి ప్రకటించారు. అలాగే పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను, కరాటేలో డాక్టరేట్ సాధించిన క్రీడాకారు లను శాలువాతో సత్కరించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ్మడపల్లి (జీ) తీగారం గ్రామాలను అభివృద్ధి చెందిన గ్రామాల సరసన నిలిపే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. తమ్మడపల్లి (జీ) గ్రామానికి బిటీ రోడ్డు వచ్చిందన్న, పాఠశాల హై స్కూల్ గా అప్ గ్రేడ్ అయిందన్నా, సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయన్న కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే వచ్చాయని తెలిపారు.

2004 నుండి 2023వరకు ఎమ్మెల్యేలుగా ఉన్న వాళ్ళు ఎం చేశారో మీ అందరికీ తెలుసని అన్నారు. తమ్మడపల్లి జీ గ్రామానికి అత్యధిక నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులు చేసుకుం టున్నామని తెలిపారు. నేను ఎమ్మెల్యే గా ఎన్నికైన ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ఒక్క తమ్మడపల్లి జీ గ్రామంలోనే 2కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసుకున్నామని, అలాగే 32ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నామని వెల్లడించారు. ఇప్పటికే 20లక్షల సిసి రోడ్లు మంజూరు చేశానని నెల రోజుల్లో మరో 30లక్షల సిసి రోడ్లు మంజూరు చేస్తానని అలాగే మరో 6నెలలలో మరొక 50లక్షల సిసి రోడ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ నుండి తమ్మడపల్లి మీదుగా జనగామ వరకు బస్సు సర్వీస్ త్వరలోనే ప్రారంభం అవు తుందని తెలిపారు. నియోజక వర్గంలోని గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు జరుగు తున్న కొంత మంది తల తోక లేకుండా మాట్లాడు తున్నారని ఆరోపించారు. గత ఎమ్మెల్యే పని తీరు ఎలా ఉంది, ప్రస్తుతం నా పని తీరు ఎలా ఉందో ప్రజలు గమనించాలని సూచించారు. నిజాయితీగా పని చేసేవాళ్లను, పనులు, పథకాలు, పదవులు అమ్ముకున్న వాళ్ళను ఒకేలా చూడవద్దని అన్నారు. నా 32ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ ఒక్కరి దగ్గర అయినా పనులు ఇస్తాననో, పదవులు ఇస్తాననో, పథకాలు ఇస్తాననో ఒక్క రూపాయి తీసుకున్న ఇక్కడే నా పదవికి రాజీనామా చేసే వెళ్ళిపోతానని సవాల్ చేశారు.

# రాజీతో సమస్యను పరిష్కరించుకోండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

(సాయి.. ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్)

ఈ నెల 20వ తేదీ శనివారం జరిగే రెండవ జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ జాతీయ మెగా లోక్ ఆదాలత్ సంబందించి వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన వాల్ పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం విడుదల చేశారు. ఈ సంద ర్భంగా సీపీ మాట్లాడుతూ

ఈ నెల 20తేది శనివారం రోజున రెండవ జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో

ళీ క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు,

వైవాహిక జీవితానికి సంబం ధించిన కేసులు, బ్యాంకు రికవరీ,విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకా శాన్ని ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు,



కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమం వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీ సత్యనారాయణ, పరకాల ఇన్స్ స్పెక్టర్ క్రాంతికుమార్, దామెర ఎస్.ఐ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# నేటి నుండి యూరియా బుకింగ్ యాప్ అమలు..

## మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్

గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని రైతులకు యూరియా ఎరువుల పంపిణీని మరింత పారదర్శకంగా మరియు సులభతరంగా నిర్వహించేందుకు ప్రభుత్వం రూపొందించిన ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ విధానాన్ని నేటి నుండి అమలు చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ తెలిపారు. రైతులు ముందుగా గూగుల్ ప్లే స్టోర్ నుండి ఫర్టిలైజర్ యాప్ ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అనంతరం తమ మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి, పట్టాదారు పాస్‌బుక్‌ను ఎంపిక చేసుకుని పంట వివరాలను నమోదు చేయాలి. ఆ తర్వాత అవసరమైన యూరియా బస్తాల సంఖ్యను నమోదు చేసి బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. రైతులు ఇంటి నుంచే యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ పూర్తయిన తర్వాత రైతులకు ఒక బుకింగ్ నంబర్ కేటాయించబడుతుందని, ఆ నంబర్‌ను రైతులు తాము ఎంపిక చేసుకున్న ఎరువుల విక్రయ కేంద్రం (డీలర్) వద్ద చూపించి యూరియా పొందవచ్చని వివరించారు. కౌలు రైతులు కూడా యాప్‌లో అందుబాటులో ఉన్న టీనట్ ఫార్మర్ ఆప్షన్‌ను ఎంపిక



చేసుకుని యూరియా బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. యూరియా బుకింగ్ ప్రక్రియలో రైతులకు అవసరమైన సహాయాన్ని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు ఎరువుల విక్రయదారులు (డీలర్లు) మరియు సహకార సంఘాల సిబ్బంది అందిస్తారని తెలిపారు. మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ కోరారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట..




కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం రంగధాముని పల్లి గ్రామంలో మంగళవారం రోజున అంగన్వాడి కేంద్రాలు పునర్ ప్రారంభం కావడంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలలో 2.5 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారుల నమోదును వంద శాతం పెంచడమే ఈ ప్రత్యేక డ్రైవ్ లక్ష్యం. ఉచిత యూనిఫామ్‌ల పంపిణీ ఈ కార్యక్రమం కింద అంగన్‌వాడీ కేంద్రంలో చేరే ప్రతి చిన్నారికి ప్రభుత్వం తరఫున రెండు జతల ఆకర్షణీయమైన యూనిఫామ్‌లను ఉచితంగా అందజేస్తారు. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ సెక్రటరీ, స్రవంతి గ్రామ సర్పంచ్ జేల్లా అఖిల అనిల్ కుమార్, వార్డ్ నెంబర్లు, అంగన్వాడి, టీచర్లు కె రమ, జి రాజేశ్వరి, ఆయాలు లక్ష్మి భారతి, పిల్లలు, వారి తల్లులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న చిన్నారులకు సన్మానం..



గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఏర్దండి గ్రామ శివారులో గల గోదావరి నదిలో ఓ భక్తురాలి బంగారు ఉంగరం పడిపోగా వెతికి ఇచ్చిన చిన్నారులను సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కల్లెడ గంగాధర్ మాట్లాడుతూ నదిలో స్నానం చేయడానికి వచ్చిన భక్తురాలి బంగారు ఉంగరం నదిలో పడిపోగా గ్రామానికి చెందిన నకుల్, రోహిత్, విశ్వేశ్వర్, రామ్ చరణ్, శశి, మోక్షిత్, శ్రీ చరణ్ అనే చిన్నారులు 2 గంటల పైగా నదిలో వెతికి ఉంగరాన్ని బాధితురాలికి అప్పగించారు. వీరిని సర్పంచ్ కల్లెడ గంగాధర్ మరియు ఆలయ కమిటీ చైర్మన్ నాచుపల్లి రాజ్ కుమార్ ఘనంగా సన్మానించారు.

# ప్రీస్కూల్ విద్య ప్రాముఖ్యతపై అవగాహన..

గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం ప్రీస్కూల్ విద్య యొక్క ప్రాముఖ్యతపై మహిళా సంఘాల సభ్యులకు అంగన్వాడి ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ప్రీ స్కూల్ విద్య యొక్క ప్రాముఖ్యత గురించి వివరించి మూడు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని మహిళా సంఘాల సభ్యులను మరియు తల్లులను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు ఇందిర, ప్రమీల, రాధ, మంజుల, రాజకళ, రమాదేవి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



# 16వ వార్డులో కల్వర్టు పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి లోని 16 వార్డ్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను మైలారపు లింబాద్రిహొ ప్రారంభించారు ఇందులో భాగంగా కల్వర్టు పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో వరద దృష్ట్యా కల్వర్టు పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు కౌన్సిలర్ అరిసె వనజ మురళి మాట్లాడుతూ వర్షాకాలం ఉన్నందున మురికి నీరు రోడ్డుపై ప్రవహించకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా కల్వర్టు పనులు పూర్తిచేసి వార్డు అభివృద్ధిలో తోడ్పడు ఉంటామని ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం దృష్టికి మరియు మా దృష్టికి తీసుకురావాలని వీలైనంత త్వరగా అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఎల్లవేళలా ఉంటానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో కమీషనర్ శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ ఓంకారి నవీన్‌హొహొమెట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు



రాంబాబు కౌన్సిలర్లు అరికెల రాకేష్ అనూష డి ఈ నాగేశ్వర్ రావు శానిటరీ ఇన్స్పెక్టర్ ముజీబ్ మరియు మ్యాడం గోపి వెలుగందుల తిరుపతి రాకేష్ అభిలాష్, కుమార్, భాస్కర్ చారిహొహొతిరుసుల్ల అర్జున్ దొంతుల శ్రీనివాస్ గుండ లవకుమార్ మ్యాకల ఆనంద్ 16 వార్డ్ ప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమం..



గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాలలో మంగళవారం అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెట్ పల్లి సిడిపిఓ పద్మ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయడానికి మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని, ప్రైవేటు వద్దు అంగన్వాడి ముద్దు అని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఆరోగ్యంతో పాటు విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడీ లో చేరిన పిల్లలకు ప్రీస్కూల్ బుక్స్ తో పాటు విద్యారంభ సర్టిఫికెట్లు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ శోభారాణి, అంగన్వాడి ఉపాధ్యాయులు విజయలక్ష్మి, బాగ్యవతి, ఈశ్వరి, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com